




# నవభూమి హైదరాబాద్

08 నవంబర్,2024 శుక్రవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in


## సివిల్స్‌కు మనవాళ్లు ఎక్కువమంది ఎంపికైతే

# రాష్ట్రానికి ప్రయోజనం

### అశోక్ నగర్‌లో సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి–** రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం యూపీఎస్సీ మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం అందిస్తాం సివిల్స్‌కు మనవాళ్లు ఎక్కువమంది ఎంపికైతే రాష్ట్రానికి ప్రయోజనం ఎన్నికల ముందు ప్రకటించినట్టుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం హైదరాబాదులోని అశోక్ నగర్ లో సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రాష్ట్రం కోరి కొట్లాడి తెచ్చుకున్నదే ఉద్యోగాల సాధన కోసం అని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని తరహాలో ఉద్యోగాల భర్తీకి ప్రతి ఏటా వార్షిక క్యాలెండర్ విడుదల చేస్తున్నామని చెప్పారు . ఏ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తామో ముందే తెలియజేస్తున్నామని ఆ పనిలో భాగంగా ఇప్పటికే గ్రూప్ –1 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని, గ్రూప్ –2 పరీక్షలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు.



ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇతర ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో విజయవంతంగా ఉద్యోగాల భర్తీ నిర్వహిస్తున్న ట్టు తెలిపారు. మేధస్సు ఉన్నప్పటికీ నిరుపేదలు, మధ్య తరగతి వర్గాలవారు ఆర్థిక ఇబ్బందులతో యుపిఎస్సి పరీక్షలను సాధించడంలో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రం నుంచి మెయిన్స్ కు ఎంపికైన వారికి ఇంధన శాఖ పక్షాన ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహంగా అందించినట్లు తెలిపారు. మెయిన్స్ సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయలు ప్రోత్సాహంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి మెటీరియల్, ప్రత్యేక శిక్షణ వంటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు వివరించారు.

## తెలంగాణలో కుల గణన దేశానికే

# ఆదర్శంగా నిలుస్తున్న రాహుల్ గాంధీ

- తెలంగాణలో కుల గణనను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.
- జాతీయ అధ్యక్షుడు బీసీదళ్ దుండ్ర కుమారస్వామి

**ఖైరతాబాద్, నవంబర్ 07 (నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న రాహుల్ గాంధీ తెలంగాణలో కుల గణనను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు. వీరి ఎన్నికల వాగ్దానాలు రాష్ట్రంలో ఈ ముఖ్యమైన సర్వే ప్రారంభానికి దారితీశాయి. రాహుల్ గాంధీ తన సహకారానికి పార్టీలకు అతీతంగా ప్రశంసలు అర్హుడు. జాతీయ బీసీ దళ్‌ఆధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి సామాజిక–ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వే నిర్వహిస్తున్న సేరిలింగంపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి కుల గణనలే కీలకమని రాహుల్ గాంధీ దృఢంగా విశ్వసిస్తున్న నాయకుడు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆలోచనాత్మకంగా ముందుకు సాగుతున్నారని, ఈ విషయంలో తన నిర్ణయానికి ఎలాంటి అడ్డంకులు అడ్డుకావని గట్టిగా చెప్పారు.సమగ్ర గృహ సర్వే విషయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీసుకున్న నిర్ణయాలు కూడా అభినందనీయం. నవంబర్ 6 నుండి నవంబర్ 30 వరకు జరిగే ఈ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ డేటా సేకరణను కలిగి



ఉంటుంది.కఠిన చర్యలు అమలు చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 11,744,000 కుటుంబాలను కవర్ చేయాలని ఈ సర్వే లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 కుటుంబాలను కేటాయించి, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని సేకరిస్తారు. పౌరుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవడమే సర్వే ఉద్దేశం కాబట్టి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదు. సేకరించిన డేటా భవిష్యత్తులో అర్హులైన లబ్ధిదారులకు తన పథకాల ద్వారా లక్ష్య ప్రయోజనాలను అందించడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తుంది. బీసీల అభ్యున్నతికి ఈ సర్వే కీలక అడుగు అవుతుందని జాతీయ బీసీ దళ్ భావిస్తోంది. ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, వి.వెంకటరమణ, రాజేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్ భవన్‌లో గవర్నర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ





**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి:** సీఎంతో పాటు గవర్నర్‌తో భేటీ అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డి. రాష్ట్రంలో ఇవాళ్టి నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులసర్వే తీరును గవర్నర్ కు వివరించిన సీఎం. ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు వివరించిన సీఎం. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులసర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందని తెలిపిన సీఎం, ఇతర నేతలు. 2025 చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన సీఎం. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు

# తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం"

## సయ్యద్ నశీర్ అహమ్మద్ ప్రతిభకు తార్కాణం



హైదరాబాద్,-నవభూమిబ్యూరో

ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన "ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాటయోధులు" (484 పుటలు) చరిత్ర గ్రంథానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం" ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 20,116 రూపాయల నగదు, పురస్కార జ్ఞాపికను హైదరాబాద్, నాంపల్లి లోని విశ్వవిద్యాలయానికి చెందిన నందమూరి తారక రామారావు కళామందిరంలో నవంబరు 12వ తేదిన జరగనున్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో నశీర్ అహమ్మద్‌కు అందజేస్తామని విశ్వవిద్యాలయం సహాయ సంచాలకులు శ్రీ రింగు రామమూర్తి మంగళవారంనాడు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రధానోత్సవ కార్ర్యమా నికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి, విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు హాజరు కానున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన త్యాగమయ సాహసోపేత మహత్తర పాత్రను వివరిస్తూ నశీర్ అహమ్మద్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రాసి వెలువరించారు. ఆయన రాసిన పలు గ్రంథాలు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళం, గుజరాతీ భాషలో అనువాదమయ్యాయి. చరిత్ర రచనా రంగంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ కృషికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017లో ఆయనకు " కీర్తి పురస్కారం " అందజేసి సత్కరించింది. ప్రస్తుతం "సాహితీ పురస్కారం" తో నశీర్ అహమ్మద్ ను తెలుగు విశ్వవిద్యాలయం మరోమారు గౌరవించటం పరిశోధనాత్మక చరిత్ర రచనా రంగాన నశీర్ ప్రతిభకు తార్కాణం కాగలదు.




# కమ్యూనిటీ వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి 'ఫ్రీడం పార్క్'ని ప్రారంభించిన జీఈఎఫ్ ఇండియా







**ఖైరతాబాద్ నవంబర్ 07 (నవభూమి ప్రతినిధి)** కమ్యూనిటీ వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి 'ఫ్రీడం పార్క్'ని ప్రారంభించిన జీఈఎఫ్ ఇండియాసమాజం విభిన్న అవసరాలను తీర్చగల సమ్మిళిత పర్యావరణ అనుకూల స్థలాలను ఫ్రీడమ్ పార్క్ సృష్టిస్తుంది. ఫ్రీడమ్ హెల్త్ వంట నూనెల తయారీదారులు, జెమిని ఎడిబుల్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఫ్రీడం పార్క్'ని ప్రారంభించింది, కూకట్పల్లి చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలకు విశ్రాంతి తీసుకోవడానికి, వ్యాయామం చేయడానికి, ఆడుకోవడానికి బంధాలను ఎంచుకోవటానికి ప్రత్యేకంగా రూపొందించిన హరిత ప్రాంగణం ఇది. ఈ పార్క్ ను జీఈఎఫ్ ఇండియా మేనేజింగ్ బంక్టర్ పాతితి చార (శ్రీ అక్షయ్ చౌదరి, జేఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్) జీఓ ఎఫ్ ఇండియా సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి. చంద్ర శేఖర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసి) నుండి ప్రతినిధులు స్థానిక నివాసితుల హాజరయ్యారు. జీఈఎఫ్ ఇండియా ఈ ఫ్రీడం పార్కు రూ. 2.76 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసింది. ఇది జాగింగ్ వాకింగ్ బాక్, ఒక యాంఫియేటర్, కమ్యూనిటీ సమావేశాల కోసం కవర్ జోన్, ప్రకాశవంతమైన రంగురంగుల స్వింగ్లతో కూడిన ప్రత్యేక పిల్లల ఆట స్థలం, బహిరంగ న్మాయామశాల కోసం పరికరాలు, యోగా జోన్, బెంచీలు, వాష్రూమ్ పార్కులో ఆకర్షణీయమైన బ్యాండ్ స్కేపింగ్ కలిగి వుంది ఇది కాంక్రీట్ జంగిల్ మధ్య స్వాగతించే ఏకాంతస్వేచ్ఛ

ప్రదేశంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం తాము నివసించే పని చేసే కమ్యూనిటీల నడుము ఆరోగ్యకరమైన చురుకైన జీవనశైలిని ప్రోత్సహించాలనే జీఈఎఫ్ ఇండియా అంకితభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.


విస్తారమైన సౌకర్యాలతో, వినోదం, ఆరోగ్యం సామాజిక అనుసంధానిత కోసం ప్రతిష్టాత్మకమైన వనరుగా ఈ సార్క్ మారింది. నిర్మలమైన ఆకుపచ్చ వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి ప్రకృతితో మమేకం కావడానికినివాసితులను ఆహ్వానిస్తుంది. అక్షయ్ చౌదరి, గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ జెమినీ ఎడిబుల్స్ పాట్స్ ఇండియా లిమిటెడ్ అనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రదీప్ చౌదరి మాట్లాడుతూ. బాహ్య కార్యకలాపాలు, కుటుంబ సమావేశాలు ఫిట్నెసు ప్రోత్సహించే సురక్షితమైన స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడం మా లక్ష్యం. ఫ్రీడమ్ పార్క్ వినోదం సామాజిక అనుసంధానిత కోసం ఒక ముఖ్యమైన వనరుగా ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ కమ్యూనిటీని మరింత దగ్గరకు తీసుకురావడానికి సహాయపడుతుంది. నివాసితులు విశ్రాంతి తీసుకోవడానికి ప్రకృతితో కరెక్ట్ అయ్యే స్వర్ణధామంగా మేము దీనిని -భావిస్తున్నాము" అని అన్నారు. జెమినీబుల్స్ ఈ ప్యాల్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ ఆయిల్ వద్ద ప్రజలు ఆరోగ్యంగా తినడానికి ఆరోగ్యంగా జీవించడానికి ప్రోత్సహించడాన్ని మేము విశ్వసిస్తున్నాము. జీహెచ్ఎంసీతో మా భాగస్వామ్యం ద్వారా కూకట్పల్లి నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా సమాజం శ్రేయస్సు భావాన్ని పెంపొందించే ప్రాంగణం ఏర్పడింది. ఫ్రీడమ్ ఆయిల్ పార్క్ అందరికీ ప్రియమైన గమ్యస్థానంగా అభివృద్ధి చెందడం ఆరోగ్యకరమైన జీవనశైలి దిశగా వారిని ప్రోత్సహించడం పట్ల మేము సంతోషిస్తున్నాము.." అని అన్నాడు..

# నగర ప్రవేశం చేస్తున్న ప్రముఖ ఈవెంట్ మేనేజుమెంట్ సంస్థ 'పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్'

**హైదరాబాద్ 07 నవంబర్ (నవభూమి) :** భారదేశంలోని ప్రముఖ ఈవెంట్ మేనేజుమేంట్ సంస్థలలో ఒకటైన "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" హైదరాబాద్ నగరానికి తమ కార్యకలాపాలను విస్తరించినది. ఈవెంట్ సేవలను ఎలాటి అంతరాయం లేకుండా అందించుటలో పేరు గాంచిన కంపెనీ "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్". ఇటీవల కాలంలో వివాహాల నిర్వహణ ఈవెంట్ పరిశ్రమలో పెరుగుతున్న ఆదరణతో హైదరాబాద్‌లో పెరుగుతున్న ఈవెంట్ అవసరాలకు అనుగుణంగా తమ సేవలను అందించుటకు హైదరాబాద్ నగరానికి నేడు అధికారికంగా "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" విస్తరించినది. హైదరాబాద్ లో పెరుగుతున్న ఈవెంట్ మార్కెట్ పనితీరును గుర్తించి దానిని సద్వినియోగం చేసుకునే దిశగా ఒక వ్యూహాత్మకంగా "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" హైదరాబాద్ నగరంలో అవిష్కరించటమైనది. "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" అత్యాధునిక విధానాలతో హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ అంకితభావంతో పనిచేసే స్థానిక సిబ్బందితో ఈవెంట్స్ (కార్యక్రమాలను) అందమైన అనుభావలను అందించు లక్ష్యంగా పనిచేయనున్నది. హైదరాబాద్ సంపన్న ఖాతాదారులకు కొదవలేదు వారి వ్యక్తిత్వాలకు అనుగుణంగా సంప్రదాయతలను పాటిస్తూ సమకాలిన ప్రభావాలను ప్రతిబింబించు విధంగా వేడుకలను నిర్వహించనున్నారు.

"పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" హైదరాబాద్ కార్యాలయం వివాహాలు, సామాజిక కార్యక్రమాలు, కార్పోరేట్ ఈవెంట్స్ ఈ తరహా ఎన్నో కార్యక్రమాలకు తమ సేవలను అందించనున్నది. దేశ వ్యాప్తంగా నున్న తమ ఖాతాదారులకు నైపుణ్యవంతమైన అంకితభావం నిండిన అద్వితీయమైన సేవలు అందించుట ద్వారా భారతదేశంలోని ప్రధాన నగరాలలో తమ ఉనికిని నెలకొల్పుతున్నాది. హైదరాబాద్ లో "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" సంస్థ ఆవిష్కరణ ఒక కీలకమైన మలుపు.

హైదరాబాద్ నగరంలో "పార్టీ క్రూయిజర్స్ లిమిటెడ్" ఆవిష్కరణ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు జుజర్ లక్నోవాలా రచనా లక్నోవాలా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి తమ సేవలను తీసుకు రావటం చాల సంతోషంగా ఉంది అన్నారు. తమ సంస్థ హైదరాబాద్ లో జరిగే గొప్ప వివాహాలు భారీ ఎత్తున నిర్వహించు వేడుకలకు త్వరలోనే కేంద్ర బిందువుగా మారుతుంది అన్నారు. మేము మా ఖాతాదారులకు వినూత్న రీతిలో, చక్కని అవగాహనతో ఎలాటి ఇబ్బందులు లేకుండా ప్రతి వేడుక ఆనందమయంగా సాగెలాగా తమ



ఆలోచనలు సేవలు ఉంటాయి అన్నారు. త్వరలోనే బెంగుళూరు చెన్నై వంటి ప్రధాన నగరాలకు తమ సేవలు విస్తరించనున్నట్లు చెప్పారు.

వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలం లో విద్యా వ్యవస్థ లో చక్కని మార్పు ల కోసం కృషి చేస్తానని, బడుగు వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటు పడతానని అన్నారు. అభినందనలు తెలిపారు.

## కైలాస హిల్స్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 7:(నవభూమి ప్రతినిధి)** గాజులరామరం కైలాస్ హిల్స్ పరిధిలో డ్రైనేజ్ పనులు ప్రారంభించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వారితోపాటు రోహిణి మేడం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత. జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు మురళీకృష్ణ కాలనీ అధ్యక్షులు యాదయ్య అశోక్ మధుకర్ చారి సుబ్బారావు సత్యనాణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర కార్యవర్గ రద్దు

**హైదరాబాద్ నవంబర్ 7:(నవభూమి ప్రతినిధి)** మా తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టిఆర్ఎస్ఎంఏ) లోని అందరికి, ముఖ్యంగా కార్యవర్గ సభ్యులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఇంతవరకు మన బాధ్యతలు నిర్వర్తించడంలో మీ మద్దతు, సహకారం చురుకైన పాల్గొనడం కోసం మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జరిగిన అవాంఛిత ఘటనలు, గత పదిహేను నెలలుగా చోటు చేసుకుంటున్న పలు అనేక సంఘటనలు, అసోసియేషన్‌లో పరిస్థితులు దెబ్బతినేలా చేస్తున్నాయి ఇది టిఆర్ఎస్ఎంఏ ఐక్యతకు ముప్పుగా మారుతున్నాయి. దీనికి పరిష్కారం కనుగొనకుండా వదిలేస్తే, అసోసియేషన్ విభజనలోకి చేరే ప్రమాదం ఉంది అని మేము గ్రహించాము.

టిఆర్ఎస్ఎంఏ సభ్యుల ఐక్యత పెద్ద ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ రోజు జూమ్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర కార్యవర్గాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. టిఆర్ఎస్ఎంఏ బై-లాస్ ప్రకారం 2024 డిసెంబర్ 30 కంటే ముందు ఎన్నికలను నిర్వహించవలసిందిగా టిఆర్ఎస్ఎంఏ ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నాము.మీ , ఎస్. మధుసూదన్, అధ్యక్షులు ఎన్. రమేష్ రావు, ప్రధాన కార్యదర్శి పీ. రాఘవేంద్ర రెడ్డి, కోశాధికారి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎంపీ వద్దిరాజు




**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి
# ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంలా ఆదుకుంటుంది

■ **కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్‌పల్లి, నవంబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిది ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ కు చెందిన యం నూకరాజు కుడి కాలుకు ఇన్ఫెక్షన్ వల్ల నీరు చేరడంతో చికిత్స కోసం కెపిహెచ్‌బిలోని ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ని సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరఖాస్తు చేసుకోగ రూ. 18,500 లు మంజూరయ్యాయి. అలాగే పి ఇందు కి రూ. 24,500 లు మంజురయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అస్లాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలోకి కాకుండా ఇండస్ట్రీలో కూడా రావాలి

■ **జేఎన్టీయూ రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి**






**కూకట్‌పల్లి, నవంబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలోనే కాకుండా ఇండస్ట్రీ లో కూడా రావాలని జేఎన్టీయూ రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జె.న్.టి.యు.లో నిర్వహించిన 4వ ఐఈఓఎం అంతర్జాతీయ సమావేశానికి ముఖ్య అతిథిలుగా జె.న్.టి.యు. రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి, కాలేజ ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 7వ తేది నుంచి 9 వరకు జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వహికులు డా. మంజుర్ హుస్సేన్, డైరెక్టర్ డా కుతుబ్దీన్, డా. సంజయ్ బివిఆర్ఐటి ప్రిన్సిపాల్, డా. అరవింద్ హితమ్ ప్రిన్సిపాల్ కోరారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి-** దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ఈనాడు పత్రిక ఆధ్వర్యంలో "సోషల్ మీడియా ఇంటర్నెట్ ప్రయోజనాలు నష్టాలు" అనే అంశంపై ఒక విశిష్టమైన ఎస్సే రచన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు అద్భుతమైన వేదికగా ఈ పోటీ నిలిచింది.

ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు:

మొదటి స్థానం – టి. గోవర్ధన్ రెడ్డి (9వ తరగతి)

రెండవ స్థానం – కుమారి నివేద (8వ తరగతి)

మూడవ స్థానం – ఆర్. లక్ష్మి మనస్విని (9వ తరగతి)

ఈ సందర్భంగా లోటస్ ల్యాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, టిఆర్ఎస్ఎంఏ రాష్ట్ర సలహాదారు పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి ఉప ప్రధానాచార్యురాలు మాధవి సాంగి ప్రసంగిస్తూ, "ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెంపొందించడంలో, సృజనాత్మకతను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. లోటస్ ల్యాప్ పాఠశాల ఎల్లప్పుడూ ఇలాంటి పోటీలు అవగాహన కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇస్తుంది. ఈనాడు పత్రికతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప సంతోషం. ఈ అవకాశం విద్యార్థులకు తమ భావాలను వ్యక్తపరచడానికి, సమాజంపై, టెక్నాలజీపై అవగాహన పెంచుకునేందుకు సహాయపడింది" అని చెప్పారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఈనాడు పత్రిక సంస్థ ప్రధాన పాత్ర పోషించింది. ఈ పోటీ ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, సృజనాత్మకతను కొత్త కోణంలో చూపించారు, ఇది భవిష్యత్తులో వారికి సహాయపడుతుంది. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులు అంటున్నారు.











## సీఎం రేవంత్ రెడ్డి నేడు యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి–** ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తేది శుక్రవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనను కవర్ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం మీడియా పాయింట్ నుండి 2 బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. బస్సులు ఉదయం 07 గంటల 30 నిమిషాలకు బయలుదేరుతాయి. మీడియా మిత్రలు అందరూ సమయానికి మీడియా పాయింట్ కు చేరుకుని సహకరించగలరు. పబ్లిసిటి సెల్, తెలంగాణ సచివాలయం

## ఇంటింటికి వెళ్లి వివరాలు తెలుసుకోవాలి

**కుత్బుల్లాపూర్, నవంబర్ 7:**(నవభూమి ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే"సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని బహదూర్ పల్లి వార్డ్





నందు అడిషనల్ కలెక్టర్ శ్రీ రాధిక గుప్తా , సందర్శించి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు, రేపటి వరకు ఇండ్ల జాబితా "హౌస్ ఓల్డ్ లిస్ట్" ఇంటింటికి వెళ్లి అడిగే తెలుసుకొని వివరాలు రాసుకోవాలనీ ఇంటింటికి సర్వే స్టిక్కర్ అంటించాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు, స్పెషల్ ఆఫీసర్ బాబు మోసెస్ పాల్గొన్నారు, ఈ సర్వే నందు మున్సిపాలిటీనీ 239 ఏన్యూ మరేటర్ బ్లాక్ కులుగా చేయడం జరిగింది, 10 ఏన్యూ మరేటర్ లకు ఒక సూపర్వైజర్ అనగా మొత్తం 24 మంది సూపర్వైజర్లు నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సునంద సూపర్వైజర్లు, ఏన్యూ మరేటర్స్, పాల్గొన్నారు

## మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్‌కు సన్మానం చేసిన జర్నలిస్టు నాయకులు వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, నవంబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణను గురువారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు తో పాటు జర్నలిస్టులు కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తెల్ల హరికృష్ణ, ఎర్ర యాకయ్య, మాణిక్ రెడ్డి, మారుతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దేశంలోనే

# అత్యంత పరమ పావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి–** దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దేశంలోనే అత్యంత పరమ పావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం, మొత్తం 10 వేల చదరపు అడుగుల పనులకు గాను నేటి వరకు 1600 చదరపు అడుగుల బంగారు తాపడం సంబంధిత పనులు పూర్తి చేసినట్లు వెల్లడించిన మంత్రి, 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బం తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేసిన మంత్రి సురేఖ, 1 మార్చి, 2025 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ లోపే పనులు పూర్తి చేయాలని ఈవోను ఆదేశించిన మంత్రి, బం తాపడం పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం అనంతరం బ్రహ్మోత్సవాలను నిర్వస్తామని స్పష్టం చేసిన మంత్రి సురేఖ, రేపు సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఏ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్షించిన మంత్రి సురేఖ దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన పనుల పై సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ((ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటిడిఏ వైస్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జేసి రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట దేవాలయ సమగ్రాభివృద్ధికి యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఏ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, దేవాదాయ శాఖ ఈవో మంత్రి సురేఖ గారికి కూలంకషంగా వివరించారు. వైటిడిఏ ఆధ్వర్యంలో దేవాలయం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి మొత్తం 1241.36 ఎకరాల భూమి సేకరించినట్టుగా వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు మంత్రి సురేఖ గారికి తెలిపారు. యాదగిరి గుట్ట దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనుమతుల నిమిత్తం వారి కార్యాలయంలో వున్న విషయాన్ని వైస్ ఛైర్మన్ తెలుపగా, మరోసారి సమీక్షించిన తర్వాత భూమిని సేకరించేది లేనిది తెలియజేస్తామని మంత్రి సురేఖ వైస్ ఛైర్మన్ కు స్పష్టం చేశారు. అదే విధంగా గాలి గోపురం విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి పరిహారంలో భాగంగా అందించనున్న ప్రయోజనాల వివరాల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. వీరిలో 162 మందికి అందించనున్న షెట్టర్ల వివరాలను మంత్రి సురేఖ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అందించాలని నిర్దేశించారు. వైటిడిఏ కు కేటాయించిన మొత్తం బడ్జెట్, అందుబాటులో వున్న నిధులు, ఇప్పటికే నిర్ధారించి, పెండింగ్ లో వున్న పనులకు కావాల్సిన నిధులు తదితర వివరాలను వైటిడిఏ విసి కిషన్ రావు మంత్రి సురేఖ కి వివరించారు. ఈ సందర్భంగా రేపు సీఎం సమీక్ష నేపథ్యంలో కచ్చితమైన వివరాలతో రావాలని మంత్రి సురేఖ వైటిడిఏ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ దాతల విరాళాలతో చేపట్టిన వివరాలను యాదగిరి గుట్ట దేవాలయ ఈవో మంత్రి సురేఖ కి కూలంకషంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దాతల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మార్గదర్శకాలను పాటించాలని మంత్రి సురేఖ ఈవోకు సూచించారు. దేవాలయ ఆదాయ, వ్యయాలు, ఆదాయ వనరులు తదితర అంశాల పై మంత్రి సురేఖ ఈవోను ఆరా తీశారు. విమాన గోపురం బంగారం తాపడం పనుల వివరాలను మంత్రి ఆరా తీయగా మొత్తం 10 వేల చదరపు అడుగుల బంగారం తాపడం సంబంధిత పనులకు గాను నేటి వరకు 1600 చదరపు అడుగుల పని పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బం తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. బం తాపడం నిమిత్తం 60 కిలోల బంగారం, గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ ఛార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను వెచ్చిస్తున్నట్లు వివరించారు. 1 మార్చి, 2025 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నందున ఈ లోపే పనులు పూర్తి చేయాలని మంత్రి సురేఖ ఈవోను ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి మహా కుంభాభిషేకం జరిపిన తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరి గుట్ట దేవాలయాభివృద్ధి పై జరుగుతున్న సమీక్షా సమావేశంలో అన్ని వివరాలు సమర్పించాలని ఈవోను మంత్రి ఆదేశించారు.

## ఛట్ పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, నవంబర్ 7:(నవభూమి ప్రతినిధి)** రాంరెడ్డి నగర్ లో ఛట్ పూజ పాల్గొన్నసురేష్ రెడ్డి ,ఈసందర్భంగామాట్లాడుతు..ఛత్ పూజ, మహా పర్వ్ అని కూడా పిలుస్తారు, ఇది ప్రతి సంవత్సరం జరుపుకునే ముఖ్యమైన హిందూ పండుగ. ఈ పండుగను ప్రధానంగా బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో జరుపుకుంటారు. ఈ రోజున భక్తులు అస్తమించే సూర్యునికి నీరు (అర్ఘ్య) సమర్పిస్తారు ఆహారం, నీరు లేకుండా భక్తి తో ఉపవాసం ఉంటారు అని సురేష్ రెడ్డి అన్నారు.మిమ్మల్ని అందరిని మా అన్న, తమ్ములు, అక్కచెల్లమ్మల లాగ, మా కుటుంబం లోని ఒకరిగా చూస్తాము అని సురేష్ రెడ్డి అన్నారు.సురేష్ అన్న వెంట రామ్ రెడ్డి నగర్, సుభాష్ నగర్ ఛత్ పూజ నిర్వాహకులు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ కమిటీ నాయకులు, స్థానిక నాయకులు ఉన్నారు.



# ఛట్ పూజలో పాల్గొన్న యువనేత ఫౌండర్ విశాల్ గౌడ్





**కుత్బుల్లాపూర్, నవభూమి 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని ఫాక్స్ సాగర్ కట్ట వద్ద, చెత్ పూజా సేవాసమితి వారు నిర్వహించిన చత్ పూజా కార్యక్రమానికి, వారి ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెత్ పూజా సేవా సమితి అధ్యక్షులు సంతోష్ శర్మ, సభ్యులు ముకుల్ సింగ్, ప్రిన్స్ మిశ్రా, రితేష్ శర్మ, చందన్ గుప్తా,అనిల్ తివారి, వినయ్ శ్రీ వాస్తవ్,శివ్ జీ ,సుభాష్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం 'పట్నం' కార్యదర్శిగా దాయి తరుణ్ తేజ్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 7 (నవభూమి ప్రతినిధి):** అఖిల భారత యాదవ మహాసభ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శిగా మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన దాయి తరుణ్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్గపల్లి శ్రీరామ్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదవ మహాసభ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శి తరుణ్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో యాదవ మహాసభ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ

**చర్ల నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో లోని సింగ సముద్రం డే కేర్ సెంటర్ కుచెందిన124మంది పేద విద్యార్థులకు ఖమ్మం కు చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైల్డ్ కేర్ సెంటర్ నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు,పేస్ట్ లు, బ్రష్ లు, సబ్బులు, పెన్నులు, గిఫ్ట్ ప్యాకెట్స్ లను 124 మంది పిల్లలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యంఈఓ పీవీ రమణ పాల్గొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. సొసైటీ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బీకె రెడ్డి, చర్ల సింగ సముద్రం డే కేర్ సెంటర్ నిర్వాహకులు పూజారి, లక్ష్మి నారాయణ, రాజమ్మ, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్ పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుల అరెస్ట్

**కుత్బుల్లాపూర్,వంబర్7:(నవభూమి ప్రతినిధి)** ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని ఇటీవల ధ్వంసం చేసిన నలుగురు దుండగులను బాచుపల్లి బాలానగర్ జోన్ %హూ% పోలీసులు అరెస్ట్ చేశారు.: 4,న అర్ధరాత్రి సమయంలో ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారనే జెగ్గా మధు సుధన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఈరోజు, తేదీ: 07.11.2024 మధ్యాహ్నం సమయంలో బాచుపల్లి బాలానగర్ జోన్ %హూ% పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసులో నిందితులైన నలుగురిని అరెస్ట్ చేశారు.నిందితుల వివరాలు:1. కొప్పుడి నవీన్. వరలక్ష్మి నరసింహాతన్నరు బ్రహ్మయ్య 4. కూరాల ప్రవీన్పోలీసులు వీరి నుండి రెండు ద్విచక్ర వాహనాలు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితులు అందరూ బాచుపల్లి పరిధిలోని 191 కాలనీ, ప్రగతినగర్‌కు చెందినవారు.ఈ నలుగురు నిందితులు విగ్రహం సమీపంలో తరచుగా రాత్రి సమయంలో మద్యం సేవించడానికి వచ్చేవారు. గాంధీ విగ్రహం ఏర్పాటు తరువాత, అక్కడ మద్యం సేవించడానికి ఇబ్బందిగా



ఉందని భావించి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసినందుకు గాను బాలానగర్ జోన్ డీసీపీ బాచుపల్లి పోలీసు అధికారులు, %ూజ్రూ% కూకట్‌పల్లి, ఇన్‌స్పెక్టర్ బాచుపల్లి, బాలానగర్ జోన్ %హూ% సిబ్బందిని అభినందించారు

# కులగణనలో వడ్డెర వృత్తిదారులందరూ భాగస్వాములవ్వాలి

## ■ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 7 (నవభూమి ప్రతినిధి):** కులగణనలో వడ్డెర వృత్తిదారులందరూ భాగస్వాములవ్వాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్, తుర్కగూడ గ్రామాల్లో కులగణనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఫారం లో కాలామ్ నెం 20 నుండి 27వరకు చాలా జాగ్రత్తగా వహించాలని అన్నారు. కచ్చితంగా



అందరు బండ కొట్టడం, మట్టి పని అని కులవృత్తి చెప్పాలని చెప్పారు. వడ్డెర వృత్తిదారులు బండ కొట్టే పని చేసిన చెప్పేటప్పుడు పరువు కోసమో లేక గొప్ప కోసమో ఇతర పనులు అని చెప్పే అవకాశాలు ఉన్నాయని అన్నారు. దీంతో పేదావారికి అందే ప్రభుత్వ ఫలాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది కనుక ఇట్టి విషయం పై లోతుగా ఆలోచించాలని అన్నారు. చదువుకున్న మేధావులు మిగతా వరికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు పల్లపు సహదేవ్, పల్లపు బీరయ్య,పల్లపు మమత, పల్లపు సుమతమ్మ, ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ నాయకులు మద్దెల శ్రీకాంత్, కులగణన ఎన్యూమరెటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాలుని కుటుంబానికి తక్షణమే సహాయం అందించండి

## ■ ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** గత రెండు రోజుల క్రితం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు గేటు మీద పడి అజయ్ అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే.దానిలో భాగంగా డి.ఈ.ఓ. సంఘటన స్థలానికి వచ్చి బాలుడి కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రెసియా ప్రకటించారు.దానిలో భాగంగా ఈ రోజు హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ బాధిత కుటుంబసభ్యులతో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలవడం జరిగింది.వెంటనే సుధీర్ రెడ్డి ఏం.ఈ.ఓ. డి.ఈ.ఓ.ల తో ఫోన్లో మాట్లాడి సత్వరమే బాధిత కుటుంబసభ్యులకు చెక్కు మంజూరు చేయాలని కోరారు.అధికారులు మాట్లాడుతూ రెండు రోజుల్లో బాధితులకు చెక్కు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే బాధితులు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది.వారు మాట్లాడుతూ ఇట్టి విషయం కలెక్టర్ దృష్టికి



తీసుకొనివెళ్తాము అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు చందు, సరోజ, ముదిరాజ్ కాలనీ యువజన అధ్యక్షుడు మధు,యువజన నాయకులు లక్ష్మణ్,ఇంద్ర కరణ్ రెడ్డి,రాజు,గోపి కాలనీవాసులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నను నమ్మకండి అంటూ బీసీలకు హితవు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7, నవభూమి ప్రతినిధి–** గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ లీడర్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ,ప్రెస్ మీట్ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వాడు వీడు అంటూ సంభోదన రోజుకు ఒక్క దుకాణం పెట్టే తీన్మార్ మల్లన్న బీసీలను మభ్యపెడుతూ కొత్త దుకాణం తెరిచాడు అంటూ వ్యాఖ్యలు ఈ దుకాణం కూడా ఎత్తేస్తాడు బీసీలు తస్మాత్ జాగ్రత్త అంటూ నిఖిల్ రెడ్డి వ్యాఖ్యలు నిన్న రెడ్డి జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్న జాగ్రత్త అంటూ హెచ్చరిక చేశారు అని వ్యాఖ్య రెడ్డి కులాన్ని విమర్శించేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి అంటూ హెచ్చరిక కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీలోని రెడ్డి నాయకులను, ముఖ్యమంత్రిని సైతం విమర్శించడం, నోరు జారడం, బూతులు తిట్టడం ఏంటి అని ప్రశ్నించిన నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో నీకంటే ముందు దశాబ్దాలుగా ఉన్న బీసీ లీడర్లు ఎంత గౌరవంగా ఉన్నారో చూసి నేర్చుకోవాలి అంటూ తీన్మార్ మల్లన్న హితవు. రాబోయే స్థానిక ఎన్నికలలో రెడ్డిలు, బీసీల మధ్య చిచ్చు పెట్టి వివాదం రాజయాలని ఆలోచనలో ఉన్నాడంటూ తీన్మార్ మల్లన్న పై ఆరోపణలు. త్వరలోనే టిపిసిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం. తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలో కొనసాగేలా కనబడటం లేదు. ఢిల్లీలో ఏం జరుగుతుందో నాకు అంత తెలుసు అంటూ సొల్లు వాగుడు వాగుతున్నాడు అంటూ వ్యాఖ్యలు. తనకు నేరుగా రాహుల్ గాంధీ తోని సంబంధాలు ఉన్నాయంటూ రాహుల్ గాంధీ మన్ననలు పొందడానికి ప్రయత్నిస్తున్నాడంటూ వ్యాఖ్య. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధినాయకులను లెక్కచేయకుండా తీన్మార్ మల్లన్న ప్రగల్బాలకు పోతున్నాడు అంటూ వ్యాఖ్య. పార్టీ ఆదేశిస్తే తీన్మార్ మల్లన్న తన్ని తరమడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు. చేశారు

# బిఎన్ రెడ్డి నగర్ అభివృద్ధే నా లక్ష్యం

## కాలనీ అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి









**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** గురువారం రోజు బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఓఎస్ కాలనీ 78,00,000 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సభ్యులు బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు అభివృద్ధికి కృషి చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పంపన వెంకటేశ్వర్లు, శరత్, జైపాల్ రెడ్డి, సుధీర్, కామేష్, మధు, రమేష్, వేణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వేలో సరైన సమాచారం ఇవ్వండి: కార్పొరేటర్ షేక్ మక్బుల్

**ఖమ్మం, నవభూమి నవంబర్ 7:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా తమ ఇంటి వద్దకు వస్తున్న అధికారులు, సిబ్బందికి సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం 23 డివిజన్లో నిర్వహించిన ఇంటింటి సర్వేలో కార్పొరేటర్ పాల్గొని సర్వే నిర్వహించిన ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వేలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ఇతర బలహీన వర్గాల వివరాలను పొందుపరచనున్నారని వెల్లడించారు.

# ఈడి ఎదుట మల్లారెడ్డి వైద్య కళాశాల ఉద్యోగి సురేందర్ హాజరు

కుత్బుల్లాపూర్, నవభూమి 7:(నవభూమి ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో లోని సూరారం లోని మల్లారెడ్డి వైద్య కళాశాలో సీట్లు విషయంలో అవకతకలు జరిగాయని అనుమానాలతో ఈడి ముందుకు ఉద్యోగి హాజరయ్యారు. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

# కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసానికి స్టిక్కర్ అతికించిన ఎన్యుమరేటర్లు









**కుత్బుల్లాపూర్ , నవంబర్ 7: (నవభూమి ప్రతినిధి)** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ఎన్యూమరేటర్లు గోడకు స్టిక్కర్ ను అతికించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యేకి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్మెంట్ స్నాతకోత్సవం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి వెల్లడి








**ఖైరతాబాద్, నవంబర్ 07 (నవభూమి ప్రతినిధి),** రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. యువత తమలోని స్కిల్స్ ను అభివృద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్మెంట్ స్నాతకోత్సవం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కమతం శ్రీనివాస్, తపస్య విద్య సంస్థల డైరెక్టర్ ఓగూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. మానవ విలువతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి... విద్య సంస్థలు కృషి చేయాలని ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్ , ఇంజనీరింగ్ కోర్సులలో చేర్చేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని... కానీ కామర్స్ కోర్స్ లలో ప్లేస్ మెంట్ లు అధికంగా ఉంటాయని గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా పట్టబద్రులైన 800 వందల మంది విద్యార్థులకు పట్టాలను బాలకిష్టా రెడ్డి అందజేశారు. నాయకత్వ లక్షణాలను విద్యార్థులు అలవార్చుకోవడంతో పాటు... దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నేటి యువత పాటు పడాలని కోరారు. అతి తక్కువ కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తపస్య కళాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు... ఎక్కువ మందిని గ్రాడ్యుయేట్ లను తీర్చిదిద్దిన ఘనత యాజమాన్యానికి దక్కుతుందన్నారు. ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఓగూరి శ్రీహరి ( తపస్య విద్య సంస్థల డైరెక్టర్ )తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి.. ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్ , నవంబర్ 7: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ వివిధ సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలకు కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని, ప్రజా అవసరాలకి వినియోగించాలని డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 165, రెడ్డి అవెన్యూ అనుకొని బడ భారీ నిర్మాణం అనుమతులు పొందడానికి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 109 లో దాదాపు 500 నుంచి 800 గజాలు ఆక్రమించుకొని తప్పుడు అనుమతులు తెచ్చుకోవడమే కాకుండా రెవెన్యూ మ్యాప్ లో 2019లో అప్పటి ఎమ్మార్వో పద్మప్రియ ఇచ్చిన మ్యాప్ లకి 2023లో ఎమ్మార్వో సురేంద్ర ఇచ్చిన స్కెచ్ ప్లాన్ కి చాలా వ్యత్యాసం ఉందని అదేవిధంగా బిల్డర్ కనుకూలంగా సర్వే నెంబర్109 ప్రభుత్వ భూమిని కొత్త ప్రైవేట్ భూమిలో చూపించి లబ్ధి చేకూర్చడంపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడమే కాకుండా సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది

లి సర్వే నెంబర్ 332, నిజాంపేట్ మల్లన్న గుడి వద్ద ఆరుగురు వ్యక్తులు ప్రభుత్వ భూమి దాదాపు 39 గుంటలు కబ్జా చేసుకుని 20 పైచిలుక షాపులు వేసుకొని కిరాయి వాసులు చేస్తూ దర్జాగా అనుభవించడం పై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని సర్వే నెంబర్ 233/13 ప్రభుత్వ భూమి 500 గజాల వరకు ఆక్రమించుకొని తప్పుడు సర్వే నెంబర్ 283/%జూ% చూపిస్తూ అనుమతులు పొందడమే కాకుండా సెప్టెంబర్ 2024 నుండి రెవెన్యూ అధికారుల సహకారంతో నిర్మాణం చేయడమే కాకుండా ఫిర్యాదు చేసిన కూల్చివేతలు చేయకుండా బిల్డర్ కోర్టు నుంచి (%వూ% 135/2024) స్టే ఉత్తర్వులు తెచ్చుకునే విధంగా సహకరించే వైఖరిపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారునిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో %ంఎ అశీ% 109,332,233/13(నిజాంపేట్) పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది..
















# అధికారులు సిబ్బంది పనితీరు

## శాంతి భద్రతల పరిరక్షణ అందిస్తున్న సేవలను ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి ఆకస్మికంగా పోలీస్ స్టేషన్ సందర్శించారు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్







**నేరేడుమెట్ నవభూమి నవంబర్ 07: ప్రతినిధి–** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆకస్మికంగా, బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్శనలో బీబీనగర్ ఇన్ స్పెక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ పీఎస్ ఎస్ ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత జ్ఞాపకశక్తి

## రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పెన్సిల్ చిత్రాల ప్రదర్శన

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 07 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నవంబర్ 8న 54వ పుట్టినరోజును పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో గురువారం ఆర్ట్ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రముఖ చిత్రకారిణి నిర్మల సాయిశ్రీ మూడు నెలల పాటు కష్టపడి రేవంత్ రెడ్డి 54వ జన్మదిన సందర్భంగా 54 చిత్రాలను పెన్సిల్తో గీయటం జరిగింది. వాటిలో ఆయన ముఖచిత్రాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల చిత్రాలను ప్రదర్శించారు. ఈ చిత్రాల ద్వారా ఆ పథకాల అమలు తీరును విద్యార్థులకు నిర్మల సాయి శ్రీ వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ చిత్రాలు గీయటం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.

# అభయాంజనేయ, సాయిబాబా ఆలయాన్ని దర్శించుకోని పూజలు నిర్వహించిన ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి










**కుత్బుల్లాపూర్ , నవంబర్ 7:(నవభూమి ప్రతినిధి)** ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శ్రీ శిరిడి సాయిబాబా వారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది.

# ఛట్ పూజలో పాల్గొన స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్









**కుత్బుల్లాపూర్ నవంబర్ 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛట్ పూజలో ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీక మాసంలో జరుపుకునే పూజ పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ నగర్ ఛట్ పూజ నిర్వాహకులు రాజేష్, జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్,191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ , జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు